క్లుప్తంగా

ట్రాక్టర్‌ట్రాలీ టైర్ల అపహరణ



వేలేరు : శ్మశానవాటిక వద్ద పార్కింగ్ చేసిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్రాలీ టైర్లు చోరీ అయ్యాయి. ఈ సంఘటన మండలంలోని బండతండా గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ మురావత్ సంపత్ రోజుమాదిరిగానే చెత్తసేకరించి శ్మశానవాటిక ఆవరణంలో ఉంచాడు. సోమవారం ఉదయం వెళ్లి చూడగా ట్రాలీ టైర్లు కనిపించకపోవడంతో వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్‌కు సమాచారం అందించాడు. దీంతో ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సైన్స్‌తోనే దేశ భవిష్యత్



ఎల్కతుర్తి : దేశ భవిష్యత్ సైన్స్ మీదనే ఆధారపడి ఉందని కావేరి సీడ్స్ కంపెనీ అధినేత గుండవరం భాస్కర్‌రావు అన్నారు. భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సుమారు రూ.25లక్షల తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన సైన్స్‌ల్యాబ్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కరావు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత వహించి ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. నేటి సమాజానికి సైన్స్ ఎంతో ముఖ్యమని, విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి, కావేరి సీడ్స్ ఏజీయం పామెర సుమన్‌రావు, రవీందర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం



ఎల్కతుర్తి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన విజయ్‌కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందించి శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ నాయకులు రమేష్, రత్నాకర్, నరేష్, అనిల్‌కుమార్, భాస్కర్, రమేష్, రాజయ్యగౌడ్, రమేష్, భీమ్‌రాజ్, మల్లికార్జున్, రవి, తిరుమలరావు, సురేష్, ప్రదీప్‌గౌడ్, లక్ష్మీనారాయణ, మరియా, కొమురయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



కమలాపూర్ : మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ తెప్ప శ్రావణ్‌కుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి బాంది, హెడ్ కానిస్టేబుల్ శంకర్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.50 వేల ఆర్థికసాయం అందించారు. ప్రభుత్వం నుంచి అందించాల్సిన మిగతా ఆర్థిక ప్రయోజనాలను సర్వీస్ రూల్స్ ప్రకారం త్వరలో బాధిత కుటుంబానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీరవీందర్, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, కారోబార్ బాబు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించాలి

కమలాపూర్ : రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల్లో నెలకొన్న సిబ్బంది కొరతను తొలగించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు సోమవారం ప్రకటనలో కోరారు. రెవెన్యూ కార్యాలయంలో గతంలో వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు ఉండేవారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారిని ఇతర విభాగాల్లో చేర్చడం ద్వారా తహసీల్దార్ కార్యాలయంలో సేవలు ఆలస్యమతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్‌ఓ, వీఆర్‌ఏ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

దివ్యాంగులకు అన్నదానం

శాయంపేట : స్థానిక మాజీసర్పంచ్ కందగట్ల రవి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం హనుమకొండలోని దివ్యాంగులకు అన్నదానం చేశారు. ప్రతి ఏడాది దివ్యాంగుల ఆశ్రమంలో వేడుక నిర్వహించుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అన్నదానం చేసిన రవిని పలువురు అభినందించారు.

పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ

- ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు
- నివాళులర్పించిన నాయకులు



ఆత్మకూరు : జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సీఐ సంతోష్, తదితరులు

ఎల్కతుర్తి : పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగించాలని ఆరె సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్‌చౌక్ వద్ద సోమవారం ఛత్రపతి శివాజీ జయంతిని ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై గోదారి రాజ్‌కుమార్ ముఖ్యతిథిగా హాజరై ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఛత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. అనంతరం నాయకులు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కడారి రాజు, మాజీ సర్పంచ్ బూర్గుల రామారావు, ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, గోలి రాజేశ్వర్‌రావు, కుడితాటి చిరంజీవి, ఆరె సంక్షేమ సంఘం నాయకులు రాజేశ్వర్‌రావు, హింగె శివాజీ, కుడితాటి రాజు, కడారి సురేందర్, గుడెల్లి నవీన్, మోరె బాబురావు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు సోమవారం జరిగాయి. పలువురు శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పెంచికలపేటలో జయంతిని నిర్వహించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సంతోష్, నాయకులు శంకర్‌జీ, బుచ్చిరెడ్డి, విజయ్‌కుమార్, శివప్రసాద్, కిశోర్, ప్రసాద్, సాయిసేన్ పాల్గొన్నారు.

శివాజీ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థికసాయం

మండలంలోని పెంచికలపేటలో ఇటీవల మృతిచెందిన పానుగోటి రమణాచారి, సిలువేరు ప్రభాకర్, గోవిందు రవి కుటుంబాలను శివాజీ ట్రస్టు సభ్యులు సోమవారం పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు అన్న కృష్ణ, ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, మంగ రాజు, మంగ సందీప్, బొల్లికొండ వెంకటేశ్వర్లు, అల్లి మహేందర్, జూలూరి మనీశ్వర్, కందకట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలు : నివాళులర్పిస్తున్న నాయకులు



కమలాపూర్‌లో..

నడికూడలో..

నడికూడ : మండలంలోని వివిధ గ్రామాల్లో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నర్సక్కపల్లి గ్రామంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వరికెల కిషన్‌రావు ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సంతోష్, రవి, శ్రీను, రాజేశ్వరరావు, శ్రీధర్, సంజీవరావు, రాజు, లక్ష్మయ్య, శ్రీహరి, పాల్గొన్నారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్ : మండల వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. మర్రిపల్లిగూడెంలో గ్రామ యువకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

ఐనవోలులో..

ఐనవోలు : మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ జయంతిని మండలంలోని వెంకటపురం గ్రామంలో ఆరె క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు దామెరగిద్ద నేతాజీ, నాయకులు అంబీరు, శ్రీనివాసులు, చిరంజీవి, శ్రీకాంత్, నరేష్, రాజు పాల్గొన్నారు.



నడికూడ : కేక్ కట్‌చేస్తున్న నాయకులు



ఆత్మకూరు : సరుకులు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు



ఎల్కతుర్తి : మాట్లాడుతున్న నాయకులు

ప్రమాదాల నివారణకు స్పీడ్‌బ్రేకర్లు



స్పీడ్‌బ్రేకర్లను ఏర్పాటు చేయిస్తున్న ఎస్సై దేవేందర్

శాయంపేట : రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. మేడారం జాతరకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వాహనాల్లో తరలివెళ్తున్న నేపథ్యంలో వాహనాల వేగం తగ్గించి, రోడ్డు ప్రమాదాల నివారించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నేషనల్‌హైవే నుంచి వచ్చే వాహనలు మలుపుల వద్ద వేగాన్ని అదుపు చేసేందుకు స్పీడ్‌బ్రేకర్లు దోహదపడుతాయని అన్నారు. వాహనచోదకులు నెమ్మదిగా వెళ్లాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యేకు షిర్డీ ప్రసాదం అందజేత



ప్రసాదం అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్

ఆత్మకూరు : ఇటీవల షిర్డీలో మొక్కులు చెల్లించుకున్న పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ సోమవారం హనుమకొండలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కలిసి ప్రసాదం అందించారు. కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల కోఆర్డినేటర్ రేవూరి జయ్‌పాల్ రెడ్డి, జిల్లా నాయకుడు జలందర్‌రెడ్డి ఉన్నారు.

బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శిగా గాదె మహేందర్

హన్మకొండ: భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) రాష్ట్ర కార్యదర్శిగా గాదె మహేందర్ ఎన్నికయ్యారు. ఈనెల 17, 18వ తేదీల్లో గోదావరిఖనిలో భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీని ఎన్నుకోగా, హనుమకొండకు చెందిన గాదె మహేందర్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు మహేందర్‌ను తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.రవీందర్, ప్రధాన కార్యదర్శి మన్నె శశికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.రమణారెడ్డి, నాయకులు చందర్‌రావు, శ్రీనివాస్ అభినందించారు.

6ఎంపీ సీట్లు కేటాయించాలి

కేయూ క్యాంపస్: వరంగల్ పార్లమెంట్ సీటుతోపాటు మరో ఐదు సీట్లను మాదిగలకు కాంగ్రెస్ పార్టీ కేటాయించాలని మాదిగ విద్యావంతుల వేదిక కాకతీయ యూనివర్సిటీ కన్వీనర్ డాక్టర్ గజ్జల మల్లేశ్ డిమాండ్ చేశారు. వేదిక బాధ్యులు డాక్టర్ ప్రేమ్‌సుందర్, డాక్టర్ మంద వీరస్వామితో కలిసి కాకతీయ యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మల్లేశ్ మాట్లాడారు. సమావేశంలో కేయూ విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మంద వీరస్వామి, జేఏసీ చైర్మన్ డాక్టర్ ప్రేమ్‌సుందర్, ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్, టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మనోహర్, ఎంఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జ్ డాక్టర్ మధు పాల్గొన్నారు.

ఉద్యమాల కేంద్ర బిందువు బుద్ధభవన్

హన్మకొండ చౌరస్తా: ఉద్యమాలకు కేంద్ర బిందువైన బుద్ధభవన్ ఘన చరిత్ర ఉట్టిపడేలా, భావితరాలకు స్ఫూర్తి నింపేలా భవనాన్ని పార్లమెంట్ ఎన్నికల్లోపు పునఃనిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సూచించారు. దశాబ్దాల చరిత్రగల హనుమకొండ కుమార్‌పల్లిలోని బుద్ధభవన్ పునఃనిర్మాణ పనులను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పక్షాన పోరాడిన ఉద్యమకారుడు బీఆర్.భగవాన్‌దాస్ నేతృత్వంలో ఆరు దశాబ్దాల క్రితం నిర్మించిన బుద్ధభవన్ అనేక మంది ఉద్యమకారులకు కేంద్రంగా నిలిచిందని కొనియాడారు. బుద్ధుడి ప్రశాంతతను నేటి యువత అలవర్చుకుని సన్మార్గంలో పయనిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని చెప్పారు. కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ, బైరి లక్ష్మీకుమారి, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, మంచాల స్వామిచరణ్, బుద్ధభవన్ కమిటీ బాధ్యులు బీఆర్.లెనిన్, గోకారపు శ్యామ్, స్థానికులు, అధికారులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

చిరువ్యాపారుల సంక్షేమానికి కృషి

కాజీపేట: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న చిరు వ్యాపారుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేను కాజీపేట పట్టణానికి చెందిన చిరు వ్యాపారుల సంఘం సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం, జరిగిన ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా షేక్ అజ్గర్, ప్రధాన కార్యదర్శిగా పల్లాగాని మురళినాథ్, ఉపాధ్యక్షుడిగా సరూల్ బాయి, షరీఫ్, చందు, ముఖ్య సలహాదారుడిగా సయ్యద్ సర్వర్, కోశాధికారిగా వెంపటి రవీందర్, బర్ల వెంకటేశ్వర్లు, విఘ్నేశ్వర్, గొర్రె మోహన్, రవిచందర్‌ను ఎన్నుకున్నారు.

పర్యావరణ హితంగా జాతర జరుపుకోవాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

హన్మకొండ: మేడారం జాతరను పర్యావరణ హితంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సూచించారు. హనుమకొండ సుబేదారిలోని క్యాంపు కార్యాలయంలో వినియోగదారుల సమాచార కేంద్రం హసన్‌పర్తి చైర్మన్ అనుమాండ్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛ మేడారం జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, పర్యావరణ ప్రేమికులు ఇట్యాల సతీష్ కుమార్, జనగాని ప్రశాంత్, తిరుపతి, వెంకటేశ్వర్లు, వినియోగదారుల సమాచార కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి చేయుత

మామునూరు: పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి తనవంతు ఆర్థిక చేయూతనందిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హామీఇచ్చారు. తిమ్మాపురంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే సోమవారం భూమిపూజ చేశారు. అరుణ, జలగం అనిత, పోశాల పద్మ, విక్టర్, రంజిత్, స్వామి, మేకల సూరయ్య, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు బయ్యస్వామి, సొప్పరి సోమన్న, జోగిరెడ్డి పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఎదగాలి



శిక్షణ ఇస్తున్న సేవాభారత్ ప్రతినిధులు

కాజీపేట అర్బన్: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని సేవాభారత్ సీనియర్ కోఆర్డినేటర్ మట్టెడ ప్రవీణ్‌కుమార్ సూచించారు. 44వ డివిజన్ పరిధిలోని అమ్మవారిపేటలో సేవాభారత్ సౌజన్యంలో నిర్వహిస్తున్న వయోజన విద్యాకేంద్రంలో మహిళలకు ఫినాయిల్, లిక్విడ్‌సోప్, హెయిర్ ఆయిల్, హెర్బల్ ఫెయిస్ రిలీఫ్ తయారీపై సోమవారం శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఫెసిలిటేటర్ బొందుగుల కరుణాకర్, పోలెపాక వెంకటస్వామి పాల్గొన్నారు.

మినీ జాతర అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న కడియం

ధర్మసాగర్ : మండలంలోని నారాయణగిరి గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క– సారలమ్మ మీని జాతర అభివృద్ధికి కృషి చేస్తానని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. గ్రామానికి చెందిన వల్లపురెడ్డి సతీష్‌రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అమ్మవారి గద్దెల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లను, ఫెన్సింగ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. నారాయణగిరి గ్రామంలో సమ్మక్క– సారలమ్మ మినీ జాతర నిర్వహించడం సంతోషకరమన్నారు. మళ్లీ జాతర సమయంలోగా జాతరకు వెళ్లే దారిని సీసీ రోడ్డుగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ లైట్లు, ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. గద్దెల వద్ద హైమాస్ట్ లైట్లు, ఫెన్సింగ్ అందించిన దాత వల్లపురెడ్డి సతీష్‌రెడ్డిని అభినందించారు. జాతరలో నీటి వసతి, మరుగుదొడ్లు, మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, ఎంపీడీఓ అనిల్‌కుమార్, జాతర నిర్వాహకుడు అప్పని భాస్కర్, ఎంపీటీసీ వల్లపురెడ్డి రమాదేవి, పెసరు రమేష్, నర్సింహారెడ్డి, నాగరాజు, కడారి రమేష్, మధుకర్, కుమార్, కృష్ణ, కరుణాకర్, రాజయ్య, వెంకన్న, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే పార్టీ మారా..

- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి



మాట్లాడుతున్న మొలుగూరి భిక్షపతి

పరకాల: నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. ప్రతిపక్షాలు విమర్శిస్తున్నట్లు పదవుల కోసం చేరలేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయడంతో పాటు ప్రజలకు సంక్షేమ పాలన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితోనే పరకాల అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఆలోచనతోనే కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని ప్రజాధనాన్ని దోచుకున్న చల్లా ధర్మారెడ్డిని ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా బీజేపీలో చేరి టార్గెట్ పూర్తి చేసుకున్నానని అన్నారు. నేడు కాంగ్రెస్‌లో చేరి పరకాల నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి సహకారంగా నిలుస్తానని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకునే విధంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్ జయమ్మ, మాజీ ఎంపీపీ ఒంటేరు రాంమూర్తి, పావుశెట్టి సుకన్య, లక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పూజారి సాంబయ్య, ఈర్ల చిన్ని, బొచ్చు చందర్, చిన్నాల గోనాథ్, ఒంటేరు శ్రావణ్, సుర సతీష్, చందుపట్ల రాజిరెడ్డి, పబ్బ శ్రీనివాస్, బొమ్మకంటి చంద్రమౌళి పాల్గొన్నారు.

భక్తులకు సదుపాయాలు కల్పించాలి



జాతర ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక రెవెన్యూ శివారు జోగంపల్లి గ్రామంలో జరిగే మినీ సమ్మక్క–సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ ఫణిచంద్ర అధికారులకు ఆదేశించారు. మినీ జాతర ప్రాగణంలో జరుగుతున్న పనులను సోమవారం ఎంపీఓ రంజిత్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. కొప్పుల, మైలారం, పెద్దకోడెపాక, జోగంపల్లి, గోవిందాపూర్ గ్రామాల నుంచి 30 మంది మల్టీపర్పస్ సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను జాతరలో విధులు నిర్వర్తించేందుకు నియమించారు. ఈ సందర్భంగా హైమస్ లైట్లు ఏర్పాటు చేయాలని, తాగునీరు వసతిని కల్పించాలని, శానిటేషన్ పనులు ముమ్మరం చేయాలన్నారు. జాతరకు ఎంత మంది భక్తులు వస్తారని, జాతర నిర్వాహణ కమిటీ చైర్మన్ అబ్బు ప్రకాశ్‌రెడ్డిని తెలుసుకున్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. అనంతరం ప్రగతిసింగారం, నేరేడుపల్లి గ్రామాల్లోని గ్రామ నర్సరీలను సందర్శించి పరిశీలించారు. మొక్కలు వాడిపోకుండా షెడ్‌నెట్ ఏర్పాటు చేయాలన్నారు. నర్సరీలో సీతజడ, పండ్ల మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి, ఏపీవో అనిత, గ్రామస్తుల దూదిపాల చంద్రారెడ్డి పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి



నర్సరీని పరిశీలిస్తున్న జిల్లా అదనపు డీఆర్‌డీఓ

కమలాపూర్ : నర్సరీల్లో పెంచుతున్న మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించి వర్షాకాలం నాటికి నాటేందుకు సిద్ధంగా ఉంచాలని అదనపు డీఆర్‌డీఓ శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని అంబాల, గూడూరు, కమలాపూర్‌లోని నర్సరీలను సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం నాటికి మొక్కలను నాటేందుకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వందరోజుల కరువు పనిచేస్తున్నటువంటి ప్రదేశాలను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. వంద రోజుల పని జరిగే ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించి, కనీస కూలీరేటు పడే విధంగా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. విధులపట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

భక్తులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు

- ఏసీపీ కిశోర్‌కుమార్



తాత్కాలిక బస్టాండ్‌ను ప్రారంభిస్తున్న ఏసీపీ కిశోర్‌కుమార్

పరకాల : సమ్మక్క–సారలమ్మను దర్శించుకునేందుకు మేడారం జాతరకు వెళ్లే ప్రయాణికులకు ఆర్టీసీ బస్సులు సురక్షితమని, భక్తులకు ఆర్టీసీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ అన్నారు. మేడారం జాతర సందర్భంగా సోమవారం స్థానిక పశువుల సంత ఆవరణంలో ఏర్పాటు చేసిన తాత్కలిక బస్‌షెల్టర్‌ను ఆయన ప్రారంభించారు. ఆర్టీసీ డిపో పరిధిలో ఏర్పాటు చేసిన తాత్కలిక బస్టాండ్, బస్‌పాయింట్‌ల ద్వారా భక్తులకు 220 ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు. డిపో మేనేజర్ రవిచంద్ర మాట్లాడుతూ.. 19 నుంచి 24వ తేదీ వరకు పరకాల తాత్కలిక బస్టాండ్ ద్వారా మేడారం జాతరకు వెళ్లే పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.140 టికెట్ ఉంటుందని తెలిపారు. జాతరకు వెళ్లే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందన్నారు. మేడారం వెళ్లే భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.